# పల్లెలో పదిరోజులు



(పల్లెటూరిలో ప్రాతఃకాలపు వాతావరణాన్ని సూచించే ధ్వనులు - ఎద్దుల గంటల గణగణ, పసుగణాల అరుపులు మొదలైనవి.)

శ్యామ: (కూనిరాగంతో)

"ఇందువదనా వినవే రామ కథా
లోకాభిరామ కథా
రాకేందు వదనా వినవే......"

(పాట అకస్మాత్ గా ఆగిపోతుంది)

రామయ్య: అదేమిటే శ్యామా, అలా పరిగెత్తుకొస్తున్నావు?

శ్యామ: మనింటికెవరో కొత్తాయన కొస్తున్నాడు, నాన్నా:

రామ: ఎవరూ? - ఆగవే కొంచెం.

వేణు: (ప్రవేశించి) ఏం మామయ్యా, కులాసానా?

రామ: ఓరి నువ్వట్రా వేణూ? ఏం అకస్మాత్తుగా ఇలా ఊడిపడ్డావు? అమ్మాయ్, బావకి కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళివ్వమ్మా.

వేణు: కడుక్కునే వొచ్చానే మామయ్యా.

రామ: ఎక్కడ?

వే: ఊళ్లో బావిదగ్గిర.

రా: అయినా మళ్ళీ కడుక్కోవాల్లే. మాకు నీటి కరువేంలేదు. ఇది పట్నం కాదుగా.

వే: నువ్వు వొట్టి దుబారా మనిషివి మామయ్యా. మీ పల్లెటూరి వాళ్ళంతా అంతేనా?

రా: అప్పుడే ప్రారంభించావ్రా?... సరే, ముందు కాళ్లు కడుక్కో...ఏమిటలా తెల్లబోయి చూస్తున్నావు, శ్యామలా, అయిదారేళ్లయినట్టుంది. నువ్వు బావన్ని చూసి. పారిపోకే శ్యామా, బావేగా.

వే: శ్యామ అప్పుడే చాలా పెద్దదయింది మామయ్యా.

రా: నువ్వుమటుకు కాలేదురా. సరేగాని ఉత్తరం ముక్కయినా రాయకుండా ఇలా వొచ్చేశావేం?

వే: దానికంతా ఉందిలే.

రా: ఏమిటది?

వే: నా కర్మంకాలి నిన్న మా ఊళ్ళో ఓ సభకి వెళ్ళాను. రాజకీయ నాయకులేమిటి, ఆర్థిక శాస్త్రవేత్తలేమిటి, సాంఘిక శాస్త్రకారులేమిటి అంతా అదేపనిగా పల్లెటూరి జీవితాన్ని తెగపొగిడేసి యువకులంతా వెంటనే పల్లెటూళ్ళకి మరలి పోవాలన్నారు. పల్లెటూళ్ళలోనే భారత జాతీయత కనిపిస్తుందనీ, మనం ఎదుర్కొంటున్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్ని దాటాలంటే పల్లెటూళ్లని ఇంకా శక్తివంతం చేసి వాటి అభివృద్ధికి తోడ్పడటమే గత్యంతరమనీ ఊకదంపుడు దంచేశారు. అదేమిటో చూద్దామని బుద్ధి పుట్టింది. నిజం చెప్పాలంటే వాళ్లు అలా ఉపన్యాసాలు ఇస్తున్నప్పుడు నాక్కూడా కొంచెం ఆవేశం కలిగినమాట నిజమే.

రా: అయితే కొన్నాళ్ళిక్కడ మకాం వేస్తావన్నమాట.

వే: మొదట అలానే అనుకున్నాను.

రా: ఏం, అప్పుడే ఉద్దేశం మార్చుకోటంకూడా జరిగిందా?

వే: లేకపోతే ఏమిటి మామయ్యా?

రా: ఏమయిందేమిటి?

వే: ఈ ఊళ్ళో అడుగు పెట్టగానే నాకంటె బుద్ధిహీను లెవరూ లేరని తెలుసుకున్నాను.

రా: ఇక్కడివాళ్లు అంత తెలివిగల వాళ్లని నాకింతకుముందు తెలీదే

వే: ఏండోరు మామయ్యా? హోప్‌లెస్.



# ★ పల్లెలో పదిరోజులు ★

రా: అలాగా?

వే: ఛ. ఛ. స్టేషన్‌నించి ఇక్కడికి రావాలంటే ఒక్క బండీకూడా లేదుకదా! ఆ మూడుమైళ్ళూ నడవాలంటే మాటలా? వెంటనే తిరిగి పోవాలనిపించింది.

రా: నాకు కబురుచేస్తే బండీ పంపే వాణ్ణిగదూ.

వే: పొరపాటయిపోయింది. సరే ఎలాగో చచ్చి చెడి నడిచి ఊరు చేరాననుకో. అంతా బురద. మామయ్యా. అప్పుడు తెలిసింది, మొదట్లోనే అడుసులో కాలువేశానని.

రా: పల్లెటూళ్ళో మట్టిరోడ్లు కాకపోతే కంకరరోడ్లు ఎక్కడనించి వొస్తాయిరా.

వే: మా పట్నంలో అయితే ఎంత వాన కురిసినా హాయిగా సిమెంటురోడ్లు ఉంటాయి కనుక ఏమీ ఇబ్బంది ఉండదు.

(పశువుల రంకెలు వినిపిస్తాయి)

అబ్బబ్బ. ఇందాకటినించీచూస్తున్నాను. ఏమిటీ అరుపులు? పట్నంలో ఈబాధ ఎప్పుడూ అనుభవించలేదు.

రా: ఒరే వేణూ, మీ పట్నంతో మా పల్లెటూరినిపోలుస్తావేంరా? (వ్యంగ్యంగా) పట్నవాసం భూతలస్వర్గంలాంటిదని నాకు తెలిదూ?

వే: మామయ్యా. నువ్వలా *Frank*గా ఒప్పుకున్నందుకు చాలా సంతోషం. ఏదో వొచ్చినవాడిని వొచ్చాను. మిమ్మల్నందర్నీ చూశాను. సాయంత్రం వెళ్ళిపోతాను.

రా: ఎలాగూ వొచ్చావుకదురా. పదిరోజులుండు. తెలుసుకునేదేదో పూర్తిగా తెలుసుకోవచ్చు. ఊళ్ళో పెద్దమనుషులకి పరిచయం చేస్తాను.

వే: అలా చెయ్యమంటావా?

రా: అలాగే చెయ్యాలి. మరి, నేనలా వెళ్ళొస్తా, కొంచెం పనుంది. శ్యామా, బావకి కాస్త త్వరగా కాఫీ తెచ్చి పెట్టు.

వే: తొందరేంలేదు. మళ్ళీ నువ్వెప్పుడొస్తావు?

రా: భోజనాల వేళకి వొస్తాలే.

వే: (కొంచెం ఆగి కాస్త గట్టిగా) మామయ్యా, దయచేసి న్యూస్ పేపరేదైనా పంపగలవా?

రా: (దూరంనించి) పంపుతాలేరా.

వే: (నిట్టూర్చి) ఏం పల్లెటూరురా బాబూ!

శ్యా: (నెమ్మదిగా) వేమవరం.

వే: ఓ, అలాగా! తమరికి సిగ్గుపోయినట్టుందే!

శ్యా: కాఫీ తీసుకో బావా.

వే: థాంక్స్ ... పల్లెటూళ్ళోకూడా కాఫీ బాగానే ఉంటుందే.

శ్యా: బాగాచేస్తే ఎందుకు బావుండదూ?

వే: నువ్వే చేశావా?

శ్యా: మరెవరు చేస్తారు? అమ్మ మడిలో ఉంది... వెళ్తున్నాను.

వే: అరే, అప్పుడే. కొంచెంసేపు మాట్లాడగూడదూ?

శ్యా: పనుంది.

వే: పని...పని! ఈ పల్లెటూళ్ళో ఎవరికీ క్షణం తీరిక ఉండదల్లేఉంది. నాతో అయిదు నిమిషాలు మాట్లాడడానికి కూడా మామయ్యకి తీరలేదు.

శ్యా: మరి పొలాని కెళ్ళొద్దూ?

వే: ఎంతదూరం ఉంటుంది పొలం?

శ్యా: మూడుమైళ్ళుంటుందేమో.

వే: అబ్బా! రోజూ వెడతాడా?

శ్యా: ఆ. పనిలేకపోయినా కూడా షికారుగా వెళ్ళొస్తుంటారు.

వే: షికారా!

శ్యా: ఊఁ.

వే: మామయ్యకిదేం సరదా? నాకు మూడుమైళ్ళు నడిచేటప్పటికి ప్రాణం పోయేటంత పనయింది.

శ్యా: పొద్దున్నే ఒంటరిగా ఆకుపచ్చని పొలాల మధ్యన నడవటం హాయిగా లేదు బావా?

వే: హాయా! చచ్చిబతికాననుకో.

శ్యా: అదేమిటి బావా? అలా నడవటం నాకెంతో సరదా.

వే: ఏమిటీ? నువ్వెప్పుడైనా 'షికారు' వెడుతూంటావా?

శ్యా: నాన్నతో పొలంలోకి వెడుతూంటాను, అప్పుడప్పుడు. బలే సంతోషంగా ఉంటుంది బావా.

వే: ఇంకా, నువ్వు ఇల్లు కదలవేమో అనుకుంటున్నాను.

శ్యా: ఎందుకు కదలను?

వే: అహాఁ. పెళ్ళి కాలేదుగా.

శ్యా: కాకపోతే?

వే: ఎవరన్నా ఏమన్నా అనుకోరూ? అసలే పల్లెటూరుకదా!


రిజిస్టర్డు నెం. 2791 స్వాతంత్ర్యమహోత్సవమునకు టెలిగ్రాం: *Swarnbhumi*

## గొప్ప బహుమతులు - తప్పక గెలవండి!

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 5000 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 1000 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 80 లు |
| **a, b or a, c** సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 20 లు |

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చుట చూపిన చదరంలో 4 నుండి 19 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగాగాని ఎటు కూడినను మొత్తం 46 వచ్చునట్లు వేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది **5-2-54** ఫలితము **16-2-54**

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-;

గతపోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 16 | 9 | 19 | 6 |
| 13 | 12 | 18 | 7 |
| 10 | 15 | 5 | 20 |
| 11 | 14 | 8 | 17 |

మొత్తం 50

4 ఎంట్రీలకు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 5/-

రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. శెక్రటరీ తీర్పు ఖాయముగాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి.

**Capital Traders Regd, (16) Post Box 1475, Ch. Chowk, Delhi.**

శ్యా: నీకేం తెలియదు బావా. నువ్వు పాత రాతియుగంగురించి మాట్లాడుతున్నావు.

వే: నీకు హిస్టరీ కూడా వొచ్చా?

శ్యా: కొంచెం చదివాలే.


వే: స్కూల్లో చేరలేదుగా.

శ్యా: స్కూల్లో చేరకపోతే చదవకూడదా?

వే: ఇంగ్లీషు కూడా వొచ్చా?

శ్యా: ఏదో కొద్దిగా. నీలాంటివాళ్ళ దగ్గిర వొచ్చని చెబితే నవ్వుతారనుకో.

వే: ఇంకేం వొచ్చు?



# ★ పల్లెలో పదిరోజులు ★

శ్యా: తెలుగూ, సంస్కృతం, హిందీ, సంగీతం.

వే: ఆఁ!

శ్యా: అలా తెల్లబోతావేం, బావా?

వే: ఇంకా ఏమిటో అనుకున్నాను. బస్తీ పిల్లల్ని మించావే!

శ్యా: చదువుకి బస్తీ అయితే ఏం, పల్లెటూరయితే ఏం?


కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూలం. బహిష్టు కాకుండుట. అకాల బహిష్ట, మైల జాస్తిగాను తక్కువగాను పోవుట. కుసుమ రోగము సంతాన హీనత. రక్తహీనత, మలబద్ధము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను కుదుర్చును.

అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధము, అజీర్ణము, కీళ్ల నొప్పులు, సోమరితనము, మేహవ్రణములు. సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

అర్క

సర్వజ్వర నివారిణి

ఆహార, విహారఋతుభేద దోషంబుల వలన ఆమాశయమునందు క్రిమికూటము చేరి పలువిధములైన జ్వరములు సంభవించుచున్నవి. వాతజ్వరము, పిత్తజ్వరము కఫజ్వరము, సన్నిపాతజ్వరము మరియితర విషమజ్వరములను, కడుపులోప్లీహమును జ్వరగడ్డను కుదుర్చును.

కేసరి కుటీరం లిమిటెడ్

రాయపేట : మద్రాసు-14.

తెనుగుజిల్లాలకు. నైజాముకు ఏజంట్లు:

శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు

బెజవాడ. సికింద్రాబాదు.


వే: అవున్లే.

శ్యా: నేను పడుతున్నా. బోరె డుతుంది.

వే: పెళ్లొచ్చు గాని, ఇప్పుడు నువ్వు చెప్పిందంతా నిజమేనా?

శ్యా: బస్తీవాళ్ళకి మల్లే మేం అబద్ధాలు చెప్పం. అదిగో, పేపరు. చదువుకో. ఏమైనా కావాలంటే పిలు.

[విరామం.]

వే: శ్యామూ.

శ్యా: ఏమిటి, బావా.

వే: అబ్బబ్బ. ఇల్లంతా ఇలా చీకటిగా ఉందేం?

శ్యా: లాంతరు పెట్టాను గా.

వే: ఎందుకా గుడ్డిదీపం? కనిపిస్తుందా ఏమన్నానా? ఎలక్ట్రిసిటీ అయితే హాయిగా పగలల్లే ఉండేది. ఈ చీకటి కుయ్యారాల్లో ఎలా ఉంటార్రో?

శ్యా: బస్తీల్లో మాత్రం అందరికీ ఎలక్ట్రిక్ లైట్లు ఉంటాయా?

వే: ఉండవనుకో. కాని లైఫ్ ఉంటుంది. అదే తేడా!

శ్యా: ఆ తేడా ఏమిటో నాకు తెలియదు.

వే: ఎలా తెలుస్తుంది? ఏమన్నా అంటే అంతా మన మనస్సుల్లోనే ఉందంటారు.

శ్యా: అది నిజమే గా.

వే: మనసులో ఉండేదే బస్తీలో ఉంటుంది. ఇంట్లో ఎలా ఉన్నా కాస్త బయటికి వెడితే మనకి కావలసినవన్నీ ఉంటాయి. చూడు, పొద్దు పోవటానికి ఎన్నో రకరకాల వ్యాపకాలుంటాయి. ఇక్కడ నిమిషం గడవదుకదా!

శ్యా: మాకు గడవటంలేదూ?

వే: నాకదే ఆశ్చర్యంవేస్తుంది? మీ రెలా సరిపెట్టుకుంటున్నారా, అని.

శ్యా: అలవాటు,

వే: అంతే ఐఉంటుంది. కాని శ్యామూ, రానురాను ఈ ఊళ్లో ఉండటం దుర్భరంగా ఉంటోంది.

శ్యా: ఎందుకూ?

వే: బయటికెడితే బతకనియ్యరుగదా.

శ్యా: ఏం? ఏమైనా పోట్లాడావా? అలా అయితే కొంచెం జాగ్రత్తగా ఉండాలి బాబోయ్, తర్వాత నీ ఇష్టం.

వే: పోట్లాటకాదూ, ఏమీకాదు. ప్రతివాడూ అలా ఎగాదిగా నావైపు చూస్తాడేం? నే నేదో జూలోంచి వొచ్చినట్టు.

శ్యా: కొత్తమనిషి ఎవరో తెలుసుకుందామని......

వే: పోనీ వాళ్ళు మా నాన వాళ్ళు పోరు గదా. ఒకటే ప్రశ్నల పరంపర. దంచేస్తారు. నువ్వెవరివి, నీ పేరేమిటి, ఏజాతి? రామయ్యగారేమవుతారు? ఎందుకొచ్చావు, ఎక్కడుంటావు? ఏంచేస్తూంటావు? ఏం చదువు? ఎక్కడ? వయస్సెంత? పెళ్ళయిందా? ఎందుకు కాలేదు? రామయ్యగారి అమ్మాయి నిస్తారా? తెలీదా? ఎందుకు తెలీదు? అనుకోటంలేదా? ఎందు కనుకోటంలేదు? నీకిష్టమేనా?—ఏమిటి, వాళ్ల మొహం. నా సంగతి వాళ్లకెందుకూ? నే నేమయితే వాళ్లకెందుకూ?

శ్యా: ఇక్కడంతేలే, బావా.

వే: వాళ్లెవరో నే నేమయినా అడిగాను? వాళ్లసంగతి నా కక్కర్లేదు కదా! వాళ్లకి నా సంగతెందుకు?

శ్యా: తెలుసుకుంటే తప్పేముంది?

వే: తప్పేమిటి? అసలు వాళ్ళు నన్నెందుకు పలకరించాలి? వాళ్ళదోవన పోకూడదూ? ఈ సి. ఐ. డి. పనిమానేసి—

శ్యా: అదేమిటి బావా? అడగటంలో వాళ్ళ ఉద్దేశం వేరు.

వే: వాళ్ళ ఉద్దేశం ఏమయితే ఎవడి క్కావాలి? బస్తీలో అయితేనా, ఆఖరికి ఇంట్లో దొంగలుపడ్డాకూడా, పక్కింటి వాడైనాసరే, పలకడు. ఎవరిసంగతి వాళ్లదీ. ఎవడినిగురించి వాళ్లు ఆలోచించటానికే వాళ్లకి టైం ఉండదు. ఇలా చీటికీ మాటికీ ప్రతివాళ్ల వ్యవహారాల్లో కలుగచేసుకుంటే మహా చెడ్డ తలనొప్పిగా ఉంటుం దని గ్రహించరేం?

శ్యా: అదికాదు, బావా.

వే: ఏదికాదు? వీళ్ల కసలు మర్యాద తెలుసా, అంట? రెండురోజులు నోట్లాడానో లేదో, అప్పుడే ఆ పెద్దరెడ్డి ఎంత చులకన చేసేశాడు నన్ను.

శ్యా: ఏమన్నా డేమిటి?

వే: ఏకవచనం ప్రయోగించాడు.

శ్యా: (నవ్వి) ఓస్. ఇంతేనా! ఇంకేమిటో అనుకున్నాను.

వే: అది చాలదూ?

శ్యా: ఇంత అమాయకుడివేంబావా?

వే: పైగా నేను అమాయకుడినా? నా అంతరం తెలుసుకోనక్కర్లా? రెడ్డి 'నువ్వు' అనగానే అంతా అనేశారు.

శ్యా: ఇక్కడంతేలే, బావా. నువ్వేమన్నా వేమిటి?

వే: మొహం చిట్లించుకొని వొచ్చేశాను.

శ్యా: నువ్వు మంచిపని చెయ్యలేదు, బావా.

వే : వాళ్లు మంచిపని చేసినట్టు.

శ్యా : అదేవా, నువ్వు గ్రహించింది?

వే : చాలా గ్రహించాను. నాలుగు రోజులు కష్టపడితే పడ్డానుగాని పల్లెటూరి జీవితాన్ని గురించి చాలా తెలుసుకున్నాను. దూరపుకొండలు నునుపు. పల్లెటూరంటే పల్లెటూరు! అంతేగాని అందులో సాధక బాధకాలు ఎవరూ గ్రహించరల్లే ఉంది. మా ఊళ్ళో ఉన్నన్ని పార్టీలు బస్తీలో కాదు కదా, ప్రపంచంలో ఇంకెక్కడా ఉండవు. ప్రతిదానికీ పేచీలు పడతారు. ఉక్రోషాలు పెంచుకుంటారు. కోర్టచుట్టూ తిరుగుతారు. మళ్ళీ ఏమిటో ఆదర్శ జీవితం అంటారు.

శ్యా : నువ్వు చెప్పింది నిజమే, బావా.

వే : అమ్మయ్య. నీకుకూడా తెలిసి వచ్చిందిగద! ధన్యుణ్ణి.

శ్యా : కాని పల్లెటూళ్లు రానురాను ఇలా పాడైపోటానికి కారణం ఏమిటంటావు?

వే : కూపస్థమండూకాల్లా ఉంటే ఏమవుతుంది?

శ్యా : అక్కడే పొరబడుతున్నావు. పల్లెటూళ్ళు చెడిపోటానికి కారణం నీలాంటి బస్తీజనమే.

వే : నాలాంటివాళ్ళా?

శ్యా : అవును. బస్తీలో ఏదో ఉందని లెక్చర్లు కొట్టే నీలాంటివాళ్ళే. బస్తీల్లో ఉండేదీ, పల్లెటూళ్ళల్లో ఉండేదీ, మనుష్యులే. మనుష్యుల మనస్తత్వం సహజంగా ఎక్కడైనా ఒక్కటే. కాని పరిస్థితుల వొత్తిడివల్ల మనస్తత్వాలు మార్చుకోటం జరుగుతుంది. బస్తీల్లో ఉండే వాతావరణం అవసరంకొద్దీ అలా ఏర్పడ్డదని నీకు తెలియదా? అది మంచో, చెడో ఇప్పుడనవసరం. కాని పల్లెటూళ్ళని నువ్వు విమర్శించదలుచుకుంటే ఆ దృక్పథంలోంచి విమర్శించటం అన్యాయం.

వే: అయితే ఏమంటావు?

శ్యా: నేనేమీ అనటంలేదు. ఉన్న పరిస్థితి చెబుతున్నాను. బస్తీ వ్యామోహంలో పడి పల్లెటూరి జనం నువ్వు చెప్పినట్టుగా జీవితాల్ని ధ్వంసం చేసుకుంటున్నారు. మానవులకి అనుకరించటం సరదా. అదే జరుగుతోంది.

వే: నేను చెప్పేది, కాలంతోపాటు మనుషులు మారాలంటాను.

శ్యా: ఆ మాట నువ్వు ఎవరికీ చెప్ప నవసరంలేదు, బావా. ఎందుకంటే, నువ్వు మారమంటేనే మారేటంతటి అమాయకులూ, తెలివితక్కువవాళ్ళూ ఎవరూ ఉండరని నా నమ్మకం.

వే : మీ పల్లెటూరి వాళ్ళని వెనకేసుకొస్తున్నందుకు సంతోషమే. కాని నువ్వు ఆవేశం తగ్గింతరవాత తీరిగ్గా ఆలోచిస్తావు కదూ?


శ్యా : అలాగేలే. పాపం, నీకనవసర శ్రమ కలిగించాను.

వే : నాకు శ్రమేముంది?

శ్యా : చాలా శ్రమపడ్డావులే. కొంచెం కాఫీ తెచ్చివ్వమంటావా?


వే : ఇప్పుడేం కాఫీ?

శ్యా : ఇప్పుడిప్పుడే భోజనం తయారవదు.


వాటర్ బరీస్ కాంపౌండుతో పొందండి

నిజమైన శక్తితో మీరు ఉచ్ఛస్థాయిలో ఉన్నప్పుడు మీ కవసరమైన గట్టిఆరోగ్యం పొందియున్నారన్న మాట. శక్తి కల్గియుండుటకు రోజువారి ఆహారంతో చేర్చి వాటర్‌బరీస్ కాంపౌండును తీసుకొనుటకంటె విశిష్టమైనది లేదు. బలమునిచ్చు పదార్థములతో నిండి, శక్తిని సమకూర్చుటలో వాటర్‌బరీస్ కాంపౌండు నిరూపితమైన టానిక్. అలసట, దగ్గు, పడిసెము మొదలైన జబ్బులను నిరోధించి శరీరమును కాపాడును. మీ కుటుంబ వాడుకకై ఇపుడే కొనండి




వాటర్ బరీస్
కాంపౌండ్

మిమ్ములను శక్తివంతులుగా నుంచును

NAS-41-53

## ★ పల్లెలో పదిరోజులు ★


వే: కాకపోతేమటుకు, ఈ రాత్రివేళ ఏం కాఫీ?

శ్యా: పరవాలేదులే.

వే: నాకక్కర్లేదు. అసలే పొట్టనిండుగా ఉంది.

శ్యా: నడిస్తే అరిగిపోలా?


# అసలైన గొల్లభామ మార్కు పాలగుర్తు




ఉత్తమమైన వాటిని కొనటం ప్రయోజనకరమని జీవితంలో మనకు త్వరలోనె తెలిసివస్తుంది. శ్రేష్ఠమైన సరుకు కోసం కొంచెం అదనంగా అయ్యేడబ్బు సద్వినియోగమే అవుతుం దని మన తలిదండ్రులు యెరిగియుండిరి, మనకూ తెలుసు. కాబట్టె **గొల్లభామ మార్కు** పాలు అనేక దశాబాలుగ భారత దేశంలో ఏరి, కోరి వాడబడుతున్నది. ప్రజాభిమానం చూరగొన్న ఈ పాలు అట్టి అభిమానానికి పాత్రమయ్యట్లు తయారు చేయబడ్డవి.

ఆ అదనపు దమ్మిడీల విలువగ్రహించండి,

**ఉత్తమమైన వాటినే కొని వాటిని సద్వినియోగం చెయ్యండి**

★

**వివరములు తెల్పు కరపత్రం కోసం మాకు వ్రాయండి :**

# నెసిల్స్ ప్రాడక్ట్సు

**(ఇండియా) లిమిటెడ్,**

**పో. బా. నం. 180, మద్రాసు-1.**


వే: సరి నీతో చెప్పలేను కాబోలు. అక్కర్లేదన్నకొద్దీ ఆ రెడ్డీ, నాయుడూ వాళ్ళు కొబ్బరినీళ్లూ, పళ్ళూ ఏవేవో పొట్ట చెక్కలయ్యేట్టు తినిపించారు. శ్యామూ, ఇదో దురలవాటు, మీ అందరికీ. ఇంత అతిబలవంతం ఎందుకు చేస్తారో నాకు తెలీదు.

శ్యా: నీకు తెలీదులే, బావా.

వే: తెలీదు కాబోలు. అసలు పల్లెటూరి వాళ్ళు చేసే ప్రతీ పనీ చాలా ఘనమైంది. నాకుమటుకు ఆ ఉద్దేశాలు తెలియవనుకో.

శ్యా: నువ్వు వ్యంగ్యంగానే అలా అన్నా 'అది నూటికి నూరుపాళ్లు నిజం.

వే: నీతో ఇహ వాదించను. ఎలాగో పొద్దున్నే వెళ్లిపోతున్నాను.

శ్యా: అప్పుడే.

వే: ఇంకెన్నాళ్లు ఈ నరకంలో? అది కాక ఈ ఊళ్ళో డాక్టరుకూడా లేడు.

శ్యా: డాక్టర్ ఎందుకు?

వే: (నవ్వి) అజీర్ణవ్యాధి ప్రవేశిస్తోంది.

శ్యా: అంతేగద. డాక్టర్ని పిలిపిస్తాంలే.

వే: ఎవరా డాక్టర్? భయంకరాచారేనా?

శ్యా: అబ్బే. వెంకటాచార్యులని గొప్ప ఆయుర్వేద వైద్యుడున్నాడులే.

వే: ఆయనేలే. ఆ కబురు చల్లగా చెప్పావు కనుక రేపుపొద్దున మరీ గట్టిగా వెడతానని చెబుతున్నాను.

శ్యా: ఇంతకీ వొచ్చినపని పూర్తిచేసుకున్నావా?

వే: ఆహా. సమగ్రంగా పల్లెటూరి జీవితం తెలుసుకున్నాను.

శ్యా: ఏం తెలుసుకున్నావు?

వే: ఇందాకటి నించీ నీతో చెప్పిందేమిటి?

శ్యా: ఓ. అవును...బావా, నీకు ఎల్లయ్యకథ తెలుసా?

వే: ఎల్లయ్య ఎవడు?

శ్యా: ఉన్నాడులే, ఓసారి వేమవరం వొచ్చి వెళ్లాడు.

వే: అలాగా? నాకు తెలియదులే.

శ్యా: రాత్రి నాన్న నడుగుబావా, చెబుతాడు.

వే: (వేళాకోళంగా) ఏం, అంత తెలిసికోవలసినవాడా?

శ్యా: అవును. తప్పక అడుగు.

వే: (నవ్వుతూ) అలాగే.

శ్యా: మళ్ళీ ఎప్పుడొస్తావు మాఊరు?

వే: మళ్ళీనా? నెవర్...నెవర్.


శ్యా: బహుశా, వొచ్చేస్తావేమో.

వే: వొచ్చినా, ఈ పల్లెటూరు కోసం మటుకు రాను. ఈజీవితం ప్రేమించి రాను.


శ్యా: రాకుండా ఉండాలనే నేనూ

దేవుణ్ణి ప్రార్థిస్తాను. కానీ, బావా! జీవితంలో ఆదరాభిమానాలు కొరవైనప్పుడు, ఎవరూ నిన్ను లక్ష్యం చెయ్యని పరిస్థితి దురదృష్టం వల్ల ఏర్పడితే, జీవితం ఎందుకో అర్థం కాని నిమిషం వొస్తే, కొన్నాళ్ళు ఏ పల్లెటూరికైనా—భక్తి ప్రశాంతం పూర్తిగా వ్యాపించని—ఏ పల్లెటూరికైనా వెళ్ళి కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకో. ఇప్పుడు నువ్వు నవ్వొచ్చు. కానీ ఇదంత నవ్వు పుట్టించే పలుకో కాదేమో.

నే: (నవ్వుతూ) ఎచ్చే... ఎంతమాత్రం కాదు!




# త్వరగా నురగను తెచ్చు సన్‌లైట్ బాదకుండ తెల్లగాను మరియు ప్రకాశవంతముగాను ఉతుకును



నేను అదృష్టవంతుడను. ఎందుకనగా నా భార్య సన్‌లైట్ సబ్బుతో నా బట్టలను ఉతికి రక్షించును. సన్‌లైట్ యొక్క చాల ఎక్కువైనటువంటియు, త్వరగా పనిచేయునటువంటియునైన నురగ మలినమునంతటిని బట్టలను బాదకుండ పోగొట్టును. ఈ విధముగా నా బట్టలు చాల కాలముండును. అందువలన నా ఖర్చు తగ్గును.



మీరు సన్‌లైట్ సబ్బుతో బట్టలను సులభముగా ఉతుకుటచే మీకు ఎక్కువ తీరిక ఉంటుంది. సన్‌లైట్ యొక్క ముఖ్యమైన నురగ మలినమును పైకి తీసి తరిమివేసి రంగు బట్టలను మిక్కిలి ప్రకాశవంతముగా చేయును.




S. 220-X52 TEL.

ఇండియాలో తయారు చేయబడినది